క్లుప్తంగా

జెడ్పీలో నూతన సంవత్సర వేడుకలు



జెడ్పీ చైర్మన్‌కు బొకే అందిస్తున్న ఉద్యోగులు

నల్లగొండ : జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి కార్యాలయంలో కేక్ కట్‌చేశారు. జెడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ జి.కాంతమ్మ, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపాల సత్యనారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు, జిల్లా కార్యదర్శి కె.నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్‌కు డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షుడు బాలరాజ్‌రెడ్డి, యాకుబ్ నాయక్, యాదగిరి, జ్యోతి లక్ష్మి, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కళాశాల ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నల్లగొండ : ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేస్తోందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు ఇండిపెండెన్స్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ముందుగా విద్యార్థినులు కళాశాల ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఐఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు పందుల రవితేజ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల మధ్య ప్రిన్సిపాల్ మత విభేదాలు సృష్టిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు నరేష్, నల్లగొండ మండల అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు యశ్వంత్ రఘు, భారత్, శంకర్, దర్శనం ఉదయ్, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏసునామకరణ దేవాలయ ఉత్సవాలు



వేడుకల్లో పాల్గొన్న భక్తులు

మునుగోడు : మండల కేంద్రంలోని కమ్మగూడెం ఏసు నామకరణ దేవాలయ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజుల ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం జాతర నిర్వహించగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఏసు క్రీస్తు విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్లు నిర్మించాలి



ఆందోళన చేస్తున్న నూనె వెంకటస్వామి

కేతేపల్లి : నకిరేకల్ పట్టణంలో హైవే బైపాస్ రోడ్డు వెంట సర్వీసు రోడ్లు నిర్మించాలని కోరుతూ ప్రజాపోరాట సమితి(పీఆర్‌పీఎస్) ఆధ్వర్యంలో సోమవారం కొర్లపహాడ్ శివారులో గల జీఎమ్మార్ టోల్‌ప్లాజా కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి మాట్లాడుతూ 65 నంబరు జాతీయ రహదారిని విస్తరించి పదేళ్లు కావొస్తున్నా నకిరేకల్‌లో బైపాస్ రోడ్డు వెంట సర్వీసు రోడ్లు నిర్మించకపోవడంతో సమీపంలో నివాస గృహాలవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైవే నుంచి నకిరేకల్ పట్టణంలోకి ప్రవేశించే చోట రెండు వైపులా ఉన్న జంక్షన్ల వద్ద హైమాస్టు లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం జలందర్, రెమడాల సర్వయ్య, రాకేష్‌గౌడ్, మాతంగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతలకు ఓడీ సౌకర్యం కల్పించాలి

నల్లగొండ టౌన్ : హైదరాబాద్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా సన్మానించబడుతున్న ఉగ్యోగులకు, ఉపాధ్యాయులకు ఓడీ(ఆన్‌డ్యూటీ) సౌకర్యం కల్పించాలని బీసీ ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, గౌరవాధ్యక్షుడు సమీర్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సావిత్రీబాయి పూలే ఉత్సవాలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు



నల్లగొండ : సిద్ధార్థకాలనీలో స్వామివారి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



బీట్ మార్కెట్‌లోని రామకోటి స్తూప ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : వైకుంఠ ఏకాదశి వేడుకలను నల్లగొండ పట్టణంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తరద్వారంలో గరుడవాహనంపై వేంచేసిఉన్న శ్రీమన్నారాయణుడిని భక్తులు దర్శించుకున్నారు. మహా విష్ణువుకు ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు ఉపవాసాలు, జాగరణ ఆచరించారు. ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, పరాయణాలు చేశారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల

పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామస్వామి ఆలయానికి ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులు అశేషంగా తరలివచ్చారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి భక్తులతోపాటు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు, కమిటీ సభ్యులు యాట జయప్రద, వేదాంతం శ్రీనివాసాచార్యులు, మిరియాల స్వామి, పాదం ప్రియాంక, హనుమంతు, కక్కిరేణి లక్ష్మీనారాయణ, ఈఓ జిల్లేపల్లి జయరామయ్యలు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో..

పట్టణంలోని దేవరకొండ రోడ్డు సిద్దార్థ కాలనీలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు కనులపండుగా చేశారు. ఈ సందర్భంగా రథోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీధర్‌చార్యులు, సురేష్‌చార్యులు, చైతన్యచార్యులు, కాలనీవాసులు కంచర్ల సుధాకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, పుల్లారావు, కొప్పుల సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శారద, మంజుల, కృష్ణవేణి, మహేశ్వరీ, సునీత తదితరులు పాల్గొన్నారు.

పానగల్లు వేంకటేశ్వరస్వామి ఆలయంలో...

పానగల్లు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రత్యేక పూజల అనంతరం ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దైవ దర్శనం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ కొడదల యాదగిరి, ధర్మకర్తలు నర్రా యాదయ్య, కొడదల అరుణ, కొంచెం రాములు, యాదయ్య, శ్రీమన్నారాయణ, వేముల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

వివేకానంద నగర్‌లో..

పట్టణంలోని వివేకానంద నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో వైకుఠ ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, అనూష, ఆలయ చైర్మన్ మొరిశెట్టి నాగేశ్వరరావు, పున్నపు రాజు యాదగిరి, అచ్చిరాజు, హేమానాయక్, రాజమ్మ, మాధవి, విశాలాక్ష్మి, వసంత, దామోదర్‌రెడ్డి, సుజాత, కిరణ్, రవీందర్‌రెడ్డి, మమత, శ్రీనివాస్‌రెడ్డి, దీప జ్యోతి, వేణు, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర కాలనీలో..

పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గల శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌శర్మ, శాస్త్రి, సాయి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీఆంజనేయస్వామి ఆలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా ఆలయాల్లో స్వామివారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయా ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ ఉమారాణి, ఆలయాల చైర్మన్లు బోనగిరి వెంకటేశ్వర్లు, గజ్జల సూర్యప్రకాష్, ప్రతినిధులు గుర్రం అంతయ్య, కందాల లక్ష్మీనారాయణరెడ్డి ఉన్నారు.

చందుపట్లలో..

చందుపట్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్‌రావు, మహేశ్వరరావు, చందర్‌రావు, గోనె నర్సింహారావు, సత్యనారాయణ, మంగినపల్లి వెంకటయ్య, రంగారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో సోమవారం వైకుంఠ ఏకా దశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ స్వామివారికి అభిషేకాలు, పురవీధుల్లో ఊరేగింపు, ఉదయం గం.6లకు ఉత్తర ద్వార దర్శనం, హారతి, మహానైవేద్యం అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, కోమటి భాస్కర్, మీలా వేణుమాధవ్, ఇల్లెందుల కృష్ణమూర్తి, రెడ్డిపల్లి సైదులు, బండారు అరుణ్, కడవేరు మల్లికార్జున్ ఉన్నారు.

నార్కట్‌పల్లి : ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని గోపాలాయపల్లిలో గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయం, మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల చైర్మన్లు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, బండారు శ్రీనివాస్, సర్పంచ్‌లు దూదిమెట్ల స్రవంతి, గోసుల భద్రాచలం, ఎంపీటీసీలు పావనిశ్రీధర్, పుల్లంల ముత్తయ్య, పసునూరి శ్రీనివాస్, దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి రమేష్, పుల్లెంల వెంకట్, నాగరాజు, దోసపాటి రఘు, భిక్షపతి, వరలక్ష్మి, పద్మ, భాగ్యమ్మ, ఉన్నారు.

చండూరు : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని భక్తులు ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్, పులిపాటి ప్రసన్న, రాపోలు నారాయణ, గుంటి వెంకటేశం, ఆంజనేయులు, జూలూరు శ్రీనివాసులు, తిరందాసు ఆంజనేయులు, ఏలే నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలకేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు కనులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఆలయంలోని ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. మహిళల భజనలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శేషభట్టర్ రత్నమాచార్యులు, నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యులు, పురోహితుడు రామడుగు వెంకటరామశర్మ పాల్గొన్నారు.



నల్లగొండ : వివేకానంద నగర్‌లో..



చండూరు : మార్కండేయ స్వామి ఆలయంలో..



కట్టంగూర్ శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో..



నార్కట్‌పల్లి : పూజలో పాల్గొన్న భక్తులు



పానగల్లులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



చందుపట్లలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో..



శాలిగౌరారం : ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

6 నుంచి ఐద్వా జాతీయ మహాసభలు

చిట్యాల : కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభలకు జిల్లా నుంచి వివిధ హోదాల్లో ఉన్న నాయకురాళ్లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

మార్కండేయస్వామి ఆలయ అధ్యక్షుడిగా అవ్వారు శ్రీనివాస్



చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అవ్వారు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చెరుపల్లి చంద్రమౌళి, తిరందాసు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి వెంకటేశం, కోశాధికారిగా దోర్నాల నరేందర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఘనంగా హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చి వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న పల్లె రవికుమార్

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలోని హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చి 24వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. పాస్టర్ బి.శివ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రవికుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాస్టర్ సత్యం, సర్పంచ్ ఇడెం రోజా, టీజేఎఫ్ కార్యదర్శి పోగుల ప్రకాష్, హైదరాబాద్ పాస్టర్లు ఐజాక్, మధుసూదన్‌రావు, దేవదాసు, పూల్‌సింగ్, ఎలీషా లక్ష్మణ్, సూర్యాపేట, సింగారం, శివన్నగూడెం పాస్టర్లు రమేష్, విజయ్ ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాంపల్లి : మండలంలోని పస్నూర్ గ్రామానికి చెందిన పిల్లి వెంకటయ్య అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన కుడికిళ్ల పార్వతమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. ఈ మేరకు ఇరు కుటుంబాలను సోమవారం జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్బాస్, ధనంజయచారి, జానీ, సైదిరెడ్డి, నిరంజన్, అందోజు శివ, అంజి తదితరులు ఉన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు



కేతేపల్లి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కేతేపల్లి : పేదల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని భీమారం గ్రామంలో బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలుచేస్తున్నారని తెలిపారు. వాటిని కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం అనారోగ్యానికి గురైన భీమారం గ్రామానికి చెందిన ఉయ్యాల ఎల్లమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు బెంజారపు శ్రీరాములు, సైదలింగం, బెంజారపు సైదులు, ఉయ్యాల మల్సూరు, బెంజారపు కృష్ణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, నాయకులు చల్ల కృష్ణారెడ్డి, ఉపేందర్, పెరిక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి పాఠశాల స్థాయి కబడ్డీ పోటీలు

నకిరేకల్ : సంక్రాంతి పండుగ సందర్భంగా చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని మినీ స్టేడియంలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలల బాలబాలికల నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంఈఓలు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. అనంతరం మినీ స్టేడియంలో కబడ్డీ పోటీల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9న కబడ్డీ పోటీలను మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ రూ.15వేలు, తృతీయ రూ.10 వేలు, నాలుగో బహుమతి రూ.8వేలు, ఐదు, ఆరో బహుమతి రూ.7 వేలు, ఏడో బహుమతి రూ. 5 వేల చొప్పున అందజేస్తామని వివరించారు. 11న బహుమతుల ప్రదానోత్సవానికి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ ఉమారాణి, ఎంఈఓ నాగయ్య వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్‌కుమార్ నాయిని మధు, పుల్లయ్య, రాపోలు శైలజ, నారగాని లక్ష్మీ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



నల్లగొండ : క్యాలెండర్ ఆవిష్కరిసున్న జెడ్పీ చైర్మన్

నల్లగొండ : ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ జి.కాంతమ్మ, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, ఏపాల సత్యనారాయణరెడ్డి, కొప్పు రాంబాబు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతమళ్ళ చలపతి, దేవదానం, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్, అండాలు, శోభారాణి, గోవర్ధనాబాయి, రవికుమార్, ప్రకాష్, ఆర్. శ్రీని వాసులు, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : పీఆర్టీయూ తిప్పర్తి మండల శాఖ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ కత్తుల అరుంధతి సోమవారం ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దండెంపల్లి లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిటుప్రోలు సదానందం, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్నాటి సైదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, కల్పన, పద్మ, జోత్స్నకుమారి, సుచరిత, కొండయ్య, బృహిని, పుష్పలత, ప్రణీతలు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చండూరు(గట్టుప్పల) : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం గట్టుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు గంజి యాదయ్య, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బి. పురుషోత్తం రాజు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సీహెచ్. దుర్గానాగప్రసాద్, ఉప్పల శివలీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల) : పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గట్టుప్పల మండల కేంద్రంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆవిష్కరించారు. సర్పంచ్ ఇడెం రోజా, మాజీ సర్పంచ్ జగన్నాథం, కిశోర్, ఎంపీటీసీ చెరిపల్లి భాస్కర్, అవ్వారు శ్రీనివాస్, ఇడెం కైలాసం, కర్నాటి మల్లేశం, వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, ఆంజనేయులు, అంజయ్య పాల్గొన్నారు.

నాంపల్లి : టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి నాంపల్లి హైస్కూల్లో ఆవిష్కరించారు. ఎంఈఓ గురువారావు, ప్రధానోపాధ్యాయుడు సంజీవరావు, ఆ సంఘం మండల అధ్యక్షుడు సిలువేరు నారాయణ ఉన్నారు.

అరెస్టులకు నిరసనగా కాంగ్రెస్ ఆందోళన



నల్లగొండ : సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నకిరేకల్ : సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మునుగోడు మండల కేంద్రంలో..

నల్లగొండ : టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన రూ.35 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, చర్లపల్లి గౌతమ్, నాంపల్లి నరసింహ, రాజు, సైదులు, షరీఫ్, జహంగీర్, జోగు వెంకటేశ్వర్లు, అజయ్, రమేష్, మహేందర్, జంజిరాల గిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద తలపెట్టిన సర్పంచుల ధర్నాకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న మండలంలోని కాంగ్రెస్ నాయకులను కేతేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, నాయకులు ఎన్.కిరణ్‌గౌడ్, బయ్య ముత్తయ్య, జటంగి మలయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్ : పంచాయతీలకు నిధులు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాసా కరుణాకర్‌రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, ముద్దం విజయ్, బొంబాయి శ్రీను తదితరులు ఉన్నారు.

చిట్యాల : సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నాలో పాల్గొనకుండా చిట్యాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను సోమవారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో పోకల దేవదాసు, జడల చినమల్లయ్య, కందాటి రమేష్‌రెడ్డి, చెర్కుపల్లి శ్రీశైలం, బోడ శ్రీనివాస్, ఎడ్ల మహాలింగం, గంగాపురం లింగస్వామి, జనపాల నరేష్, జనపాల వెంకన్న, కర్రె శంకర్, రుద్రవరం కృష్ణ ఉన్నారు. అనంతరం వీరిని వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు.

మునుగోడు : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హౌజ్ అరెస్ట్, కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్‌లను ఖండిస్తూ సోమవారం మునుగోడులో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను చెల్లమల్ల కృష్ణారెడ్డి యువసేన ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లమల్ల కృష్ణారెడ్డి యువసేన నియోజకవర్గ కన్వీనర్ సురిగి నర్సింహగౌడ్, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, నాయకులు నిమ్మల స్వామి, ముచ్చపోతుల నర్సింహ, అరెళ్ల సైదులు, నక్క వెంకన్న, లింగస్వామి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రాము, బోయపల్లి శ్రీను, యసరాని దినేష్ పాల్గొన్నారు.

మునుగోడు : హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు మునుగోడు మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయినవారిలో పందుల పర్వతాలు, ఈర్ల సత్తయ్య, యసరాని దినేష్, పాల్వాయి చెన్నారెడ్డి, ముచ్చపోతుల నర్సింహ, ఈద యాదయ్య తదితరులు ఉన్నారు.

గట్టుప్పలలో అరెస్టులు

చండూరు(గట్టుప్పల) : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు గట్టుప్పల మండలంలోని నాయకులు తరలివెళ్లకుండా ముందస్తుగా పోలీసులు వారిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయినవారిలో గట్టుప్పల్ పట్టణ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, ఇంగిలి యాదయ్య, పెదగాని హనుమంతు, నల్లవెల్లి యాదయ్య, వావిళ్ళ యాదయ్య, శివయ్య, కర్నాటి సత్తయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆది, ప్రశాంత్, గణేశ్, చంద్రశేఖర్, సుధాకర్, ధర్మానాయక్, యాదయ్య, నరసింహ, సురేష్, శంకర్ ఉన్నారు.

చండూరు : సర్పంచుల నిధులు, విధులపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు తరలివెళ్లకుండా మండలంలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయినవారిలో వడ్డేపల్లి భాస్కర్, కల్లెట్ల మారయ్య, దేవా, బొమ్మకంటి శేఖర్, కర్నాటి శ్రీను, ఇరిగి శంకర్, గుండూరి నర్సింహ తదితరులు ఉన్నారు.

మర్రిగూడ : సర్పంచ్‌ల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో పాల్గొనడానికి వెళ్తున్న మండలంలోని కాంగ్రెస్ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, ఎండీ.ఇబ్రహీం, శ్రీనునాయక్, పల్లె నరసింహ, హనుమంతు, బేత వెంకటేష్, పంతంగి సుధాకర్ ఉన్నారు.

శాలిగౌరారం : హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో వడ్లకొండ పరమేశ్, రావుల సురేష్, మక్క సత్తయ్య, తండ వెంకన్న, చిత్తలూరి రవి, అనిల్, నాగరాజు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

ఆస్పత్రి ప్రారంభ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



ఆస్పత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సీహెచ్‌సీను మంగళవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించనున్నారు. కాగా సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆస్పత్రిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం సభా స్థలాన్ని పరిశీలించి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ కుష్బగుప్తా, డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కృష్ణకుమారి, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, సర్పంచ్ నల్లా యాదయ్య, వైద్యులు రాజేష్, అరుణ్ ఉన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కట్టంగూర్ : రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 3 నుంచి 11 వరకు జరగనున్న జీపు యాత్ర పోస్టర్‌ను సోమవారం మండల కేంద్రంలో ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండూరి సత్యయ్య, మారబోయిన లక్ష్మీనారాయణ, గుడుగుంట్ల అశోక్, మేడి శ్రీనివాసు, బద్దం శ్రీను, దండెపల్లి రవి, సైదులు, కృష్ణ, గద్దపాటి శంకర్ ఉన్నారు.